తెలుగు డిజిటల్ పత్రిక

వేద

(టీ మీడియా అనుబంధం)

సమాజం కోసం...
నిజం కోసం...
ప్రజల పక్షం...

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

సంపుటి : 11 | సంచిక : 289 | బుధవారం, 14 అక్టోబర్ 2026 | ఖమ్మం | తెలంగాణ | భారతదేశం

ఉన్నత చదువులకు 'పీఎం విద్యాలక్ష్మి'

మెరిట్ విద్యార్థులకు షూరిటీ లేకుండా విద్యా రుణాలు.. పూర్తి వడ్డీ రాయితీ అవకాశం



న్యూఢిల్లీ, అక్టోబర్ 14 (టీ మీడియా): ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2024లో పీఎం విద్యాలక్ష్మి పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా మెరిట్ ఆధారంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు షూరిటీ లేకుండా విద్యా రుణాలు అందించన్నారు.

పథకం ముఖ్యాంశాలు:

- కేంద్ర ప్రభుత్వం 2024లో పీఎం విద్యాలక్ష్మి పథకం ప్రారంభించింది.
- అర్హత కలిగిన ఉన్నత విద్యాసంస్థల్లో మెరిట్ ఆధారంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు షూరిటీ లేకుండా విద్యా రుణం అందిస్తుంది.
- మేనేజ్‌మెంట్ కోటా, NRI కోటా విద్యార్థులకు ఈ పథకం వర్తించదు.
- కుటుంబ ఆదాయం రూ.4.5 లక్షలలోపు ఉన్న అర్హులకు పూర్తి వడ్డీ రాయితీ అవకాశం.
- రూ.8 లక్షలలోపు కుటుంబ ఆదాయం ఉన్న అర్హులకు రూ.10 లక్షల వరకు రుణంపై మారటోరియం కాలంలో 3% వడ్డీ రాయితీ.
- రుణం రీపేమెంట్ గడువు మారటోరియం తర్వాత 15 సంవత్సరాల వరకు.

ఓపికే వారి ఆయుధం – పోలీస్ కొలువే వారి లక్ష్యం!

112 మంది ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్



హైదరాబాద్, అక్టోబర్ 14 (టీ మీడియా): 112 మంది ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ అక్టోబర్ 12న తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అభ్యర్థులు చూపించిన కృషి, ఓర్పు, వైఫల్యాలను తట్టుకునే దృఢత్వం విజయానికి కీలకమని పలువురు తెర్యొన్నారు.

విజయానికి కృషి, ఓర్పే కీలకం

పరీక్షల సమయంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ నిరంతరం సాధన చేయడం, ఓర్పుతో ముందుకు సాగడం తమ విజయానికి కారణమని ప్రొబేషనరీ డీఎస్పీలు తెలిపారు. లక్ష్యం సాధించే వరకు పట్టుదలగా ఉండాలని యువతకు వారు సందేశం ఇచ్చారు.

ప్రతిభకు అవార్డులు

పాసింగ్ అవుట్ పరేడ్‌లో ప్రతిభ కనబరిచిన వారికి డీజీపీ సీవీ ఆనంద్, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్ అవార్డులు అండజేశారు. అకాడమీలో శిక్షణ పొందిన అధికారులు భవిష్యత్తులో సమాజ రక్షణ కోసం మరింత సమర్థవంతంగా పనిచేయాలని వారు ఆకాంక్షించారు.

ఇండియన్ ఆర్మీలో 10+2 టెక్నికల్ ఎంట్రీ స్కీమ్-57

సుమారు 90 ఖాళీలు అక్టోబర్ 14 నుంచి దరఖాస్తులు



న్యూఢిల్లీ, అక్టోబర్ 14 (టీ మీడియా): ఇండియన్ ఆర్మీలో 10+2 టెక్నికల్ ఎంట్రీ స్కీమ్ (TES-57) కింద సుమారు 90 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 14 నుంచి నవంబర్ 12, 2026 వరకు అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

ముఖ్య వివరాలు:

- **మొత్తం ఖాళీలు:** సుమారు 90
- **దరఖాస్తు తేదీలు:** అక్టోబర్ 14 నుంచి నవంబర్ 12, 2026 వరకు
- **కోర్సు ప్రారంభం:** జూలై 2027
- **విద్యార్హత:** PCMలో 60% మార్కులతో 12వ తరగతి ఉత్తీర్ణత, JEE Main 2026 తప్పనిసరి
- **వయసు:** 1 జూలై 2027 నాటికి 16.5 – 19.5 సంవత్సరాలు
- **అర్హత:** అవివాహిత పురుషులు మాత్రమే
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, SSB ఇంటర్వ్యూ, మెడికల్ పరీక్షలు
- **ఎంపికైన వారికి:** నాలుగేళ్ల B.Tech కోర్సు, శిక్షణ అనంతరం లెఫ్టినెంట్ హోదా.